


నవభూమి
హైదరాబాద్
13 జనవరి,2025 సోమవారం|పేజిలు:12
www.epaper.navabhoomi.in


# ప్రతి పేదకు లబ్ధి

❑ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

4



**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి–** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ మంత్రులు కొండా సురేఖ, దనసరి అనసూయ సితక్క లతో కలసి ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై కలెక్టర్ల కార్యాచరణ, సమన్వయ సమావేశం నిర్వహించిన మంత్రి పొంగులేటి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి తారతమ్యాలు లేకుండా ప్రతి పేదకు లబ్ధి చేకూరేవిధంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్,మహిళ శిశు సంక్షేమ శాఖామంత్రి శ్రీమతి దనసరి అనసూయ సితక్క, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రు నాయక్, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కె ఆర్ నాగరాజ్, తెల్లం వెంకట్రావు, ఉమ్మడి వరంగల్ జిల్లా హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ వినయ్ కృష్ణారెడ్డిలతో కలసి లిరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల,రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ పథకాల అమలుపై జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యాచరణ సమన్వయ సమావేశంలోలి రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి కులంకషంగా సమీక్షించి సమర్థ నిర్వహణకు జిల్లా కలెక్టర్లు, జిల్లా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారద, షేక్ రైజ్వాన్ బాషా, దివాకర, కుడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి, ఐటిడిఎ పి ఓ మిశ్రా, ఆరు జిల్లాల ఆదనపు కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై గ్రామ, వార్డు సభలను ఏ విధంగా నిర్వహిస్తున్నారు, అధికారుల బృందాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారు, కార్యాచరణ కు సంబంధించిన వివరాలను ఆయా జిల్లాల కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు వివరించారు. అనంతరం లిరాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26వ తేదీన ఈ నాలుగు పథకాలను ప్రారంభించనుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదోడి కల నెరవేర్చేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు అదనపు కలెక్టర్లు ఇతర అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలోనే రేషన్ కార్డుల జారీకి మార్గదర్శకాలను ఇచ్చిందని, నియమ నిబంధనల ప్రకారమే కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందన్నారు. కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వమే అర్హులకు కొత్తగా రేషన్ కార్డులు అందజేస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు ఇందిరమ్మ కమిటీల సమక్షంలో గ్రామ సభలను నిర్వహించాలన్నారు. ఈ నాలుగు పథకాల అమలుపై గ్రామస్థాయిలో మున్సిపల్ స్థాయిలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి లిస్టులను వార్డు వద్ద ఉండే విధంగా చూడాలని, గ్రామసభ నిర్వహించే ముందు ఆయా ప్రాంతంలో టామ్ టామ్ వేయించాలని తెలిపారు. రాబోయే ఉగాది నుండి పౌర సరఫరాల దుకాణాలలో సన్నబియ్యం ఇవ్వటానికి ఒక ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని ఆయన తెలియజేశారు. గ్రామస్థాయి, మున్సిపల్ స్థాయిలో పర్యటించే బృందంలో వ్యవసాయ రెవెన్యూ, పౌరసరఫరాల శాఖల ప్రతినిధులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ో భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబానికి రెండు విడుతలుగా 12,000 అందజేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు అవకాశం ఇవ్వాలని అన్నారు. గ్రామ వార్డు సభల నిర్వహణ చేసేటపుడు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.

రాష్ట్ర పర్యావరణ,అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖలి మాట్లాడుతూ సుపరిపాలన అందించాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళు తున్నదన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం, తదితర అంశాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, అందులో భాగంగా ఈనెల 26వ తేదీ నుండి ప్రభుత్వం నాలుగు ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఆయా జిల్లాల్లో కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు , ఇందిరమ్మా కమిటీల సమన్వయంతో అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు అవసరమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేషన్ కార్డులను అందించేందుకు కృషి చేస్తున్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అత్యంత పారదర్శకంగా అందజే యాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందజేయాలన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో పెద్ద ఎత్తున తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి స్వయంగా కలెక్టర్లకు మార్గం నిర్దేశం చేశారన్నారు. అత్యంత జాగ్రత్తగా లబ్ధిదారుల ఎంపిక చేసి అత్యంత నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. సాగులో ఉన్న భూములకు రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. గ్రామ సభల వివరాలు మందస్తుగానే గ్రామాల్లో ప్రదర్శించాలని అన్నారు. గ్రామసభలను గురించి ఆయా గ్రామాల ప్రజలకు తెలిసే విధంగా అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ప్రజా సంక్షేమమే బాధ్యతగా రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న వారథులు అధికారులేనని అన్నారు. అర్హులకు తప్పనిసరిగా ప్రభుత్వ పథకాలు అందాలన్నారు. దేశంలో రాజ్యాంగంలోకి వచ్చిన జనవరి 26న పేదోళ్ల అసలైన పండుగ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్రస్థాయిలో అధికారులు తీసుకెళ్లాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకు వస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలపై హనుమకొండ జిల్లాకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసినట్లు తెలిపారు. రైతు భరోసా కి సంబంధించి రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తామన్నారు. గ్రామ, వార్డు సభలలో క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం అర్హులకు కొత్త రేషన్ కార్డులను అందజేస్తామన్నారు.


## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి
# ఘన స్వాగతం

❑ భారీ గజమాలతో భట్టి విక్రమార్కకు సత్కారం

**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి–** నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజీపేట మండలం మరికల్ గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గారికి ఘనంగా స్వాగతం పలికిన జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్, జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్,. ఎస్పీడీసీఎల్ సి.ఎండి. ముషారఫ్ ఫారుకి అలీ, రెడ్కో వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ అనిలా, తదితరులు. విద్యుత్ సబ్ స్టేషన్ల శంకుస్థాపన కార్యక్రమానికి నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం మరికల్ గ్రామానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విచ్చేసిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు, అధికారులు ప్రజలు పెద్ద ఎత్తున కదిలి వచ్చి ఘనంగా స్వాగతం పలికారు. క్రేన్ సహకారంతో భారీ గజమాలను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడలో వేసి సత్కరించారు. పెద్ద ఎత్తున బాణాసంచ కాల్చారు. కార్యకర్తల సందడి, హడావిడితో మరికల్ గ్రామంలో పండగ వాతావరణం తలపించింది.



# అగ్రి వర్శిటీలో చిరుత కలకలం



**హైదరాబాద్ –నవభూమి బ్యూరో** రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో చిరుత పులి కలకలం సృష్టించింది. ఆదివారం ఉదయం యూనివర్సిటీలో మార్నింగ్ వాక్‌కు వెల్లిన కొందరికి చిరుత పులి కనిపించింది. దీంతో యూనివర్సిటీ విద్యార్థులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

యూనివర్సిటీలోని జయశంకర్ విగ్రహం వద్ద చిరుత కనిపించిందని మార్నింగ్ వాకర్స్ తెలిపారు. ఆ ప్రాంతంలో పులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. అయితే మార్నింగ్ వాకర్స్‌ను గమనించిన చిరుత.. చెట్ల పొదల్లోకి వెల్లినట్లు పేర్కొన్నారు. చిరుత పులి ఆచూకీ కోసం అటవీ శాఖ అధికారులు గాలిస్తున్నారు.

గతంలోనూ క్యాంపస్ పరిసర ప్రాంతాల్లో చిరుత పులి సంచరించింది. అప్పుడు చిరుతను బంధించారు అధికారులు. చిరుతపులి శంషాబాద్, గగన్‌పహాడ్‌లోని రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతంలో ఉండి హిమాయత్‌సాగర్, శంషాబాద్, రాజేంద్రనగర్, మొయినాబాద్‌లోని గ్రామాల చుట్టూ సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు అనుమానిస్తున్నారు.

## స్వామి వివేకానంద బాటలో యువత పయనించాలి



కుత్బుల్లాపూర్ -జనవరి 12:(నవభూమి ప్రతినిధి) స్వామి వివేకానంద బాటలో యువత పయనించాలని ఎల్ నర్సింహగౌడ్ అన్నారు. ఆదివారం దుండిగల్ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. యువతకు మార్గదర్శకం లాగా వివేకానంద ను స్ఫూర్తితో యువత ముందుకు పోవాలని చూపారు. ఈ కార్యక్రమంలో విహెచ్ వెంకటేశం, గోపాలరెడ్డి, పాండు,యశ్వంత్ శ్రీనివాస్, బాన్ గౌడ్,మహేశ్,నవీన్ విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కార్పొరేటర్, ఎమ్మెల్యే ఘన నివాళులు



మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి : నేటి యువత స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకొని తమదైన శైలిలో దేశం కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా పురస్కరించుకుని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో గల గౌతమ్ నగర్ లో వివేకానందుని విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి , డివిజన్ కార్పొరేటర్ సునీతా రాము యాదవ్ లు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానందుని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్ పట్నాయక్ కంది బండ నర్సింగరావు , బి ఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పార్లమెంటు సభ్యులు మందా జగన్నాథం మృతి తెలంగాణ ప్రజలకు తీరని లోటు



హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి– తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర వహించిన మాజీ పార్లమెంటు సభ్యులు మందా జగన్నాథం మృతి తెలంగాణ ప్రజలకు తీరని లోటు. అని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి నిరంజన్ రెడ్డి తెలిపారు ఉద్యమ సమయంలో అనేక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొన్నాము భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించాలని, ఆయన లేని లోటును భరించే శక్తిని ఆయన కుటుంబానికి ఇవ్వాలని ప్రార్థిస్తున్నాను.

## స్వామి వివేకానందుని కన్నకలలను నిజం చేయాలి

కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి) స్వామి వివేకానంద ఆశయ సాధనకై యువత కృషిచేయావని ఎల్ నర్సింహగౌడ్ అన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా దుండిగల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలమాల వేశారు.అనంరం వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాలరెడ్డి, పాండు,విజయ సాయి,నరేందర్,శ్రీనివాస్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానందుడి జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్ళాలి

**■ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



కూకట్‌పల్లి, జనవరి 12, (నవభూమి ప్రతినిధి) : స్వామి వివేకానంద్ని జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్ళాలని వివేకానంద నగర్ కాలనీ అధ్యక్షులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. స్వామి వివేకానందుడి జయంతి సందర్భంగా కూకట్ పల్లి వివేకానంద నగర్ కాలని జాతీయ రహదారి పై ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి, స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందుని గొప్ప రచయిత, హిందూ మత ఉపాధ్యాయుడు పాశ్చాత్య ప్రపంచానికి వేదాంత, యోగ పరిచయంలో అతను ఒక కీలక వ్యక్తి అని తెలియజేశారు. జాతీయ యువజన దినోత్సవన్నీ పురస్కరించుకొని యువతకు సందేశం ఇస్తూ ఏదైనా సాధించగలిగిన శక్తి, సృష్టించగలిగిన శక్తి భారతదేశ యువతలో ఉందన్నారు. మన యువత పాశ్చాత్య సంస్కృతి పట్ల ఆకర్షితులై, శత్రు దేశాల యొక్క కుట్రలకు మోసపోయి మాదక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు అలవాటు పడి వారి యొక్క జీవితాన్ని వినాశనం చేసుకుంటున్నారన్నారు. స్వామి వివేకానందుని మార్గదర్శకాల్లో నడుస్తూ దేశ భవిష్యత్తును కాపాడుతూ, ప్రపంచా నలుమూలల భారతదేశ ఖ్యాతిని చాటుతు పెద్ద ఎత్తున ఎదగాలన్నారు. భారతదేశ యువతకు స్వామి వివేకానంద జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, బిజెపి నాయకులు, జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడు

**■ బీఆర్ఎస్ కౌన్సిల్స్ శంభీపూర్ క్రిష్ణ**





కుత్బుల్లాపూర్ – జనవరి 12:(నవభూమి ప్రతినిధి) నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని ఈరోజు స్వామి వివేకానంద జయంతి సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన దుండిగల్ బిఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఓం జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూమత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక–చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో చాటి చెప్పారు స్వామి వివేకానంద తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారు. యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారు స్వామీజీ స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలి అని ఆకాంక్షించారు. ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు చేసిన శారీరక విన్యాసాలను వీక్షించారు. అనంతరం టీమ్ వివేకానంద వారు రూపొందించిన నూతన క్యాలెండర్ ను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ జీతయ్య, ఆర్ఎస్ఎస్ సంగచాలక్ డా. సంజీవ్ రావు, ఆర్ఎస్ఎస్ ప్రచారక్ అమరేనేని సందీప్, సభ్యులు మల్లేష్ నాయకులు ప్రవీణ్, మల్లేష్, యాదగిరి, వినోద్, సంజీవ, రాజు, మహేష్, కుమార్, పోచయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ





ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి – జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ %ఒ% కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ యువత మేలుకో దేశాన్ని ఏలుకో అని పిలుపు ఇచ్చిన కొప్పుల సనాతన ధర్మం గొప్పతనాన్ని వివేకానంద ప్రపంచ దేశాలకు చాటిచెప్పారు –స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మాన్సూరాబాద్ సహారా రోడ్డు మార్గంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్దకు ముఖ్య అతిథులుగా ప్రధాన వక్త, మల్లికార్జున్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి “ విచ్చేసి కార్పొరేటర్ తో కలిసి పూల మాలలు వేసి ఆయనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే కేవలం యువత వల్లే సాధ్యమవుతుందని వివేకానంద దృఢంగా నమ్మేవారని అన్నారు. యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గడపాలని దేశ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని కోరారు. అవినీతికి, అరాచకాలకు, అక్రమాలకు, సాంఘిక దురాచారాలకు యువత వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. యువతకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు మన భారతదేశ ఔనత్యాన్ని స్వామి వివేకానంద ప్రపంచ దేశాలకు తన ప్రసంగాలతో మంత్రముగ్ధులను చేసి మన సనాతన ధర్మం, భారతీయ సంస్కృతి సంప్రదాయాలు గొప్పతనాన్ని చాటిచెప్పిన మహానుభావుడని నేటి ప్రపంచానికి కూడా వారి సూక్తులు ఎంతో ఆదర్శమని కొనియాడారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకొని స్వామి వివేకానంద నామస్మరణలతో నినాదాలు చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు హరీష్ రెడ్డి,విష్ణువర్ధన్ రాజు,భరత్ భూషణ్, పశుపతి,రామ్ రెడ్డి,శ్రీరామ్ రెడ్డి,ముత్యం రెడ్డి, యంజాల జగన్, రఘు,నవీన్,సిద్దు మహిళా మణులు పద్మా రెడ్డి, సిహెచ్.మాధవి, గీతారెడ్డి,అనిత రెడ్డి,కవిత రెడ్డి,కే మాధవి, జె గీత రెడ్డి మరయు స్వామి వివేకానంద అభిమానులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో కనీస సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

## కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్- జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం పరధిలోని సుభాష్ చంద్ర బోస్ నగర్ ఎ. బి, రోడ మేస్త్రి నగర్. బి , శ్రీ రామ్ నగర్ ఎ, బేకర్ గడ్డ వాసులు సీసీ రోడ్ కొరకు ఇతర కాలనీలా అభివృద్ధి కొరకు ఈరోజు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించి పై అధికారులతో మాట్లాడి సమస్యని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎండి లయక్, కాలనీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# 18న ఉమ్మడి 10 జిల్లాలలో ముదిరాజుల బస్సుయాత్ర






**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి-** తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు ఆర్థికంగా, సామాజికవర్గ, విద్యా పరంగా, రాజకీయంగా జరుగుతున్న అన్యాయాలపై ఈ నెల 18 న ఉమ్మడి 10 జిల్లాలలో బస్సుయాత్ర చేపట్టడం జరుగుతుంది. ముదిరాజులను బీసీ-డీ నుండి బిసి-ఏ లోకి మార్చడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాష గా మూదురాజులకు కేటాయింపు వంటి అంశాలు ప్రధాన ఎజెండగా బస్సు యాత్ర కొనసాగుతుంది. ఈ యాత్ర విజయవంతం కావాలని ముదిరాజ్ కుల పెద్దలు పార్టీలకు, సంఘాలకు అతీతంగా పాల్గొనడం జరిగింది. బస్సు యాత్ర నిర్వాకులు శివ ముదిరాజ్, ఉప్పరి నారాయణ ముదిరాజ్, సంజీవ్ ముదిరాజ్, యాదగిరి , మోర రవికాంత్, ఉస్మానియా, పాలమూరు విద్యార్థి సంఘాలకు చెందిన నాయకులు పాల్గొనడం జరిగింది.

# సూరారం కాలనీలో తృటిలో తప్పిన ప్రమాదం




**నవభూమి/ కుత్బుల్లాపూర్-** కుత్బుల్లాపూర్ సూరారం కాలనీ దయానంద నగర్ లో తప్పిన ప్రమాదం. అధిక బరువు తో వెళ్తున్న ఇటుక లారీ కుంగిన డ్రైనేజీ పైప్ లైన్. ప్రక్కనే ఉన్న ఇంటి గోడ పై ఒరిగిన లారీ. విరిగిన కరెంట్ స్తంభం భూయాందోళనకు గురైనా ప్రజలు

# కొలను హనుమంత్ రెడ్డిని కలిసిన హెూమ్స్ కాలనీ సభ్యులు

**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి శ్రీ హెూమ్స్ కాలనీ వాసులు ప్రథమ వార్షికోత్సవం సందర్బంగా ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద జీవితం స్ఫూర్తిదాయకం

- ఉప్పల్ నియోజకవర్గ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి




**ఉప్పల్, నవభూమి, జనవరి 12-** స్వామి వివేకానంద జీవితం యావత్ ప్రపంచానికి ఎంతో స్ఫూర్తిదాయకం అని తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి. స్వామి వివేకానంద యువక్ సంఘ్ అధ్యక్షులు ఈరెల్లి రవీందర్ రెడ్డి ఆధ్వర్యాన చిల్కానగర్ చౌరస్తాలో వివేకానంద 162వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథులుగా హాజరై అయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను దేశంపై ఆయనకున్న నిబద్ధతను కొనియాడారు. వివేకానంద జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని దేశం గర్వించదగ్గ ప్రయోజకులు కావాలని సూచించారు. ఈ సందర్భంగా సంఘం కాలమానిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి, అరటికాయల భాస్కర్ ముదిరాజ్, వివేకానంద యువక్ సంఘం సభ్యులు వ్యవస్థాపకులు కటకం శ్రీకాంత్, ఠాకూర్ ఉమేష్ సింగ్, కటకం సంజయ్, సలహాదారులు ముక్కాల రామకృష్ణ, ముక్కాల హరికృష్ణ, చిలువేరు సత్యనారాయణ, ముష్యం జయచందర్, సకినాల ప్రసాద్, దండుగుల స్వామి, జంగా వెంకటేష్, జంజీరాల శరత్ కుమార్, ఆలే నరేందర్, అఖిలేష్, నరేష్ పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుకు పోవాలి

- ముగ్గుల పోటీల్లో పాల్గొన్న, విజేతలకు, బహుమతులు ప్రదానం
- మహిళల శక్తి ప్రపంచానికిచూపించాలి
- ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి




**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** జగద్గిరిగుట్ట మగ్ధమ్ నగర్ లో కాంగ్రెస్ కాంటెస్టెంట్ కార్పొరేటర్ మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ ఆధ్వర్యంలో మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షులు అంబటి కృష్ణమూర్తి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలోనే మహిళలు అన్ని రంగాలలో ముందుకు రావాలని భారతదేశంలో ఇందిరాగాంధీ లాంటి ఉక్కుమనిషి స్ఫూర్తితో మహిళా సాధికారిక కోసం ఉద్యమించాలని కోరారు చట్టసభలలో మహిళలకు 50% రిజర్వేషన్ ప్రతిపాదించిన కాంగ్రెస్ అమలు చేయాలని కోరారు కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని అన్నారు పారిశ్రామికవాడలో మహిళలకు ముగ్గుల పోటీ ఏర్పాటుచేసిన కమిటీకి అభినందనలు తెలియజేశారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మికులను రైతులను చట్టాలు తొలగించి రాజ్యాంగ విరుద్ధంగా వేవరిస్తుందని వాటి పైన ఉద్యమించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజ శ్రీను ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సీఎం ముఖ్యమంత్రి మహిళా శక్తిని బయటికి తేవాలని ఇందిరా గాంధీ మహిళశక్తి పేరుతో మహిళలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని స్థానిక సంస్థల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ మెంబర్ డాక్టర్ చింతల యాదగిరి మాట్లాడుతూ మహిళా హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పనిచేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి దళిత సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు భుదాల అమర్ బాబు ఐఎన్టీసీ జాతీయ ఆర్గనైజర్ నాగరాజు అంబటి రాణి ఐ ఎన్ టి యు సి సతీష్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మేడ్చల్ జిల్లా ఆర్ లక్ష్మి జ్యోతి గారు కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ గూడ వరమ్మ రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ కే మహేష్ మంగగారు తిరుపతమ్మ సులోచన శోభ గారు అడ్వకేట్ గూడ సాయి పూజ గారు మౌనిక పాల్గొని గెలిచిన వారికి ప్రథమ బహుమతి ఈ సత్యలక్ష్మి ద్వితీయ బహుమతి ఎస్ మాధురి తృతీయ బహుమతి ఏం దీప దాదాపుగా 150 మంది పైగా మహిళలు పాల్గొన్నారు పాల్గొన్న ప్రతి మహిళకు ప్రత్యేక బహుమతులు చీరలు అందించారు అది పెద్ద వయసు మహిళా 75 సంవత్సరాలు చిన్న వయసు బాలిక ఏడు సంవత్సరాలు పాల్గొన్నారు అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు

# రేపటి నుంచే ఇంటర్నేషనల్ కైట్ స్వీట్ ఫెస్టివల్

- ప్రారంభించనున్న పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
- జనవరి 13 నుంచి 15 వరకు ఉత్సవాల నిర్వహణ



**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి-**రంగు రంగుల గాలిపటాలతో.. కన్నుల పండుగకు హైదరాబాద్ వేదికైంది. ఇందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. తెలంగాణ రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే అంతర్జాతీయ కైట్ %డ% స్వీట్ ఫెస్టివల్ ను సోమవారం సాయంత్రం 4 గంటలకు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించనున్నారు. జనవరి 13 నుంచి 15 వరకు జరగనున్న ఈ కైట్ ఫెస్టివల్ లో అంతర్జాతీయ, వివిధ రాష్ట్రాల కైట్ ప్లయర్లు పాల్గొన బోతున్నారు. పతంగుల పండగతో పాటు స్వీట్ ఫెస్టివల్ ను కూడా నిర్వహిస్తున్నారు. తెలంగాణ సంప్రదాయ వంటలు, పంజాబ్, గుజరాత్, కేరళ, మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలు ఇంట్లోనే తయారు చేసిన రకరకాల స్వీట్లను ఫుడ్ కోర్టుల్లో ప్రదర్శించి, విక్రయించనున్నారు. మూడు రోజులపాటు జరిగే వేడుకలకు దాదాపు 15 లక్షల మందికి పైగా సందర్శకులు వస్తారని అంచనా వేస్తున్నారు

# జన్మదినం సందర్భంగా అల్పాహార కార్యక్రమం







**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)-** నియోజకవర్గం గాజులరామారం డివిజన్లోని శ్రీ రాం నగర్, దేవేందర్ నగర్, లెనిన్ నగర్, చంద్రగిరి నగర్, గాజులరామారం సర్కిల్‌లో గాజులరామారం డివిజన్ కార్పొటర్ రావుల శేషగిరి జన్మదినని పురస్కరించుకొని అల్పాహార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు మురళీకృష్ణ, సీనియర్ నాయకులు జగదీష్ , నరేష్ గౌడ్ , రిషి రావుల పాండు రవి కాంత్ పాపని కృష్ణ, డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్ ,మహిళా మహిళా నాయకురాలు అన్నపూర్ణ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

# దుండిగల్‌లో పట్టపగలు చైన్ స్నాచింగ్

## 4లక్షల విలువ చేసే,బంగారు పుస్తేలతాడు..పరారీ



**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ లో పట్టపగలు చైన్ స్నాచింగ్ జరిగింది. భాధీతురాలు కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. బౌరంపేట కు చెందిన చింతకింది శంకరమ్మ (65) ఆదివారం హాస్పిటల్ కు వెళ్లింది. వుద్దురాలును గమనించిన గుర్తు తెలియని వ్యక్తులు బైకు వచ్చారు.ఒకరు బైకు ఉండగా,మరోకరు కింద ఇంటివద్ద దించుతాననీ మాయమాటలు చెప్పి,బైకు మీద ఎక్కించుకున్నాడు. మద్య లోకి వెళ్లి గానే మేడలో ఉన్న ఐదు తూలాల బంగారు పస్తేలతాడును మెడలో లాక్కొని అక్కడే వుద్దురాలును వదిలేసి, అక్కడి నుంచి పరారయ్యాడని భాధీతురాలు వాపోయారు. భాధీతురాలు ఫిర్యాదు మెరుగుకు దుండిగల్ పోలీసులుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# దుండిగల్ స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవ భూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్ గ్రామంలో వివేకానంద విగ్రహ ఆవరణంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు...ఈ సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు గ్రామ కౌన్సిలర్లు గ్రామ పెద్దలు యువకులు

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు

# ప్రతి పేదకు లబ్ధి చేకూరే విధంగా ఎంపిక జరగాలి

**(1వ పేజీ తరువాయి)** జిల్లా అధికారులను మండల స్థాయి ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు తెలిపారు. ఈనెల 21వ తేదీ నుంచి గ్రామ, వార్డు సభలను నిర్వహించబోతున్నట్లు తెలిపారు. గ్రామ వార్డు సభలను ప్రకడ్బందీగా నిర్వహించేందుకు కలెక్టర్లు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదాలి మాట్లాడుతూ జిల్లాలోని 13 మండలాల్లోని 186 రెవిన్యూ గ్రామాలకు 158 బృందాలను నియమిస్తూ నాలుగు పథకాలకు సంబంధించి షెడ్యూల్ తయారు చేయడం జరిగిందని, 16 నుంచి 20 వరకు ఆయా శాఖల బృందాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులలో అర్హులను గుర్తించి 21 నుంచి 24 వరకు ఆయా గ్రామ సభల్లో మున్సిపల్ వార్డులలో లిస్టులను ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా లో రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యవసాయ యోగ్యం భూములను గుర్తించడం, కొత్త రేషన్ కార్డులు ఎంపికలు బృందాలుగా వెళ్లి నిజమైన అర్హులను ఎంపిక చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లో భూమిలేని వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనిలో జాబ్ కార్డులు కలిగిన వారిని పరిగణలోకి తీసుకుని ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ నాలుగో ప్రభుత్వ పథకాలను సంక్రాంతి కానుకగా రాష్ట్ర ప్రజలకు అందించబోతున్నామని అన్నారు. అందుకు ముఖ్యమంత్రి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పథకాలను కలెక్టర్లు,అధికారులు లబ్ధిదారులకు అదే విధంగా కృషి చేయాలన్నారు. గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో సుమారు 3 వేల మంది వివరాలు మిస్సయినాయని ఆయా వివరాలు నమోదు చేయుటకు గాను ఎడిట్ ఆప్షన్ కేటాయించాలని కోరగా ఇంచార్జ్ మంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామ, వార్డు సభల నిర్వహించేటప్పుడు ఒక రోజంతా అదే గ్రామ సభలో పాల్గొనాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా గ్రామసభలను నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ అమల్లోకి తీసుకొస్తున్న నాలుగు పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందాలన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు మాట్లాడుతూ కొత్త రేషన్ కార్డుల మార్గదర్శకాలు, భూ సమస్యలకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి మాట్లాడారు. సీనియర్ ఐఏఎస్ అధికారి, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిశీలకులు వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ కంట్రోల్ రూమ్ లో ఏర్పాటు చేసి ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు చేపడతామన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా కృషి చేస్తామన్నారు. అనంతరం కాన్ఫరెన్స్ హాల్ లోలి మీడియాతో లిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలతో పాటు అభివృద్ధిని సంక్షేమాన్ని సమ ప్రాధాన్యతనిస్తున్నట్లు పేర్కొన్నారు. పేదోడి కలను నెరవేర్చాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పటై రెండో సంవత్సరంలో అడుగు పెటట్టామని ప్రత్యేక శ్రద్ధతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. జనవరి 26వ తేదీ నాడు 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పేదవాడి ప్రతి ఇంటికి ఇందిరమ్మ ప్రభుత్వ ఫలాలను అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళు తుందన్నారు. అదేవిధంగా రైతు భరోసా.. రైతన్నను రాజు చేసే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా కాకుండా ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతును రాజు చేయాలని ఉద్దేశంతో 12 వేల రూపాయలను రైతు భరోసా కింద రాష్ట్ర ప్రభుత్వం అందించనుందన్నారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇవ్వాలనేదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు భరోసాను అందిస్తామన్నారు. అర్హులైన, వ్యవసాయోగమైన ప్రతి ఎకరాకు సంవత్సరానికి రెండు విడతలుగా రెండు పంటలకు రైతుభరోసాను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ప్రభుత్వం పారదర్శకంగా నాలుగు స్కీములే కాకుండా, ప్రతి కార్యక్రమాన్ని, చట్టాన్ని ప్రజల ముందు పెడుతుందన్నారు. ప్రతి గ్రామంలో అధికారులు గ్రామ సభ పెట్టి నాలుగు పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తారన్నారు. జనవరి 26 నుంచి నాలుగు ప్రభుత్వ పథకాలు పంపిణీ కాబోతున్నాయని అన్నారు. రైతు భరోసా ఎంపికలో ఎలాంటి పక్షపాతం లేదన్నారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. కొత్త రేషన్ కార్డుల విషయాన్ని ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం ఒకటి రెండు కార్డులు ఇచ్చి చేతులు దులుపుకుందన్నారు. అర్హులకు ఇందిరమ్మ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. కొత్త రేషన్ కార్డులకు ఎలాంటి రికమండేషన్ లు ఉండవన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు అదేవిధంగా అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రెండు విడతలుగా 12 వేల రూపాయలను వ్యవసాయ రైతు కూలీలకు అందిస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అందించడం అనేది నిరంతరం ప్రక్రియ అని పేర్కొన్నారు. వీటి విషయంలో ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో జిల్లా కలెక్టర్లు కృషి చేయాలని, ప్రతి గ్రామంలో గ్రామసభను ఒకరోజు పాటు నిర్వహించాలన్నారు. గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరగాలన్నారు. ప్రభుత్వానికి అధికారులకు మంచి పేరు వచ్చే విధంగా నిస్పక్షపాతంగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారు ఎంతమంది ఉన్నా నాలుగు ప్రభుత్వ పథకాలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి వెనకడుగు వేయదన్నారు. ఎక్కడ చిన్న తప్పిదం జరగకుండా ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రతి లబ్ధిదారున్ని ఎంపిక చేసేందుకు కలెక్టర్లు కృషి చేయాలన్నారు. జిల్లాలో ఏ కార్యక్రమం జరుగుతుందో కలెక్టర్లు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మొక్కుబడిగా చేయకుండా చిత్తశుద్ధితో అధికారులు ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు కలెక్టర్లు, అధికారులు కృషి చేయాలన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయించాలి

■ **జై స్వరాజ్ పార్టీ ఆధ్వర్యంలో లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కేఎస్ఆర్ గౌడ**



**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి–** భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం సొంతింటి కల సాకారం చేయాలని, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో ప్రథమ ప్రాధాన్యం వారికి ఇవ్వాలని జై స్వరాజ్ పార్టీ అధినేత కాసాని శ్రీనివాసరావు గౌడ పేర్కొన్నారు. అలాగే ఫోర్త్ సిటీ నిర్మాణం, ప్రభుత్వ కాంట్రాక్టులు, పనుల్లో స్థానిక అసంఘటిత కార్మికులకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు, అసంఘటిత కార్మికులకు నెలకు కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని కేఎస్ఆర్ గౌడ అన్నారు. హైదరాబాద్లోని మెట్టుగూడలో ఉన్న జై స్వరాజ్ పార్టీ కార్యాలయంలో జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు గోలుకొండ రత్నం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన లేబర్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో కేఎస్ఆర్ గౌడ మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కమిషన్ ఇచ్చే కార్డులను జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో గోలుకొండ రత్నం ఇప్పటికే వేలాది మందికి ఇప్పించారు. తెలంగాణలో ఉన్న భవన నిర్మాణ కార్మికుల అందరికి లేబర్ కార్డులు ఇప్పించే పని చేపట్టామని, కార్డులు కావాల్సిన వారు తమను సంప్రదించాలని రత్నం అన్నారు. ఈ కార్యక్రమంలో జై స్వరాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ ఎస్ జే థామస్, జై స్వరాజ్ ట్రేడ్ యూనియన్స్ కౌన్సిల్ మల్కాజిగిరి డివిజన్ అధ్యక్షుడు మంతపురం శ్రీను, భవన నిర్మాణ కార్మికులు మంతపురం రమేష్, బెజ్జం సోమయ్య, బోరుగడ్డ జయరాజ్, ఎస్. కె. సల్మాన్, మంతపురం మంజుల, ఎస్. రాజు, పసుల అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఎల్వి మ్యూజిక్ అకాడమీ వారి 15వ వార్షిక దినోత్సవ వేడుకలు

**గౌరవ ముఖ్య అతిథిగా దేవులపల్లి ఉమ**







**ఖైరతాబాద్, జనవరి 12 (నవభూమి ప్రతినిధి)-** ఎస్ ఎల్ వి మ్యూజిక్ అకాడమీ వారి 15వ వార్షిక దినోత్సవ వేడుకలు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ నందు ఘనంగా జరిగాయి. గౌరవ ముఖ్య అతిథిగా . దేవులపల్లి ఉమ ఎం ఎ ( గోల్డ్ మెడల్ ) పి హెచ్డి (గోల్డ్ మెడల్) ఆర్ పి పట్నాయక్ సినిమా %ద% సంగీత దర్శకుడు డా.చింతలపాటి సులపంజ్ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్య లక్ష్మి హాస్పటల్ ప్రత్యేక ఆహ్వానితుడుడా. చింతా నాగరాజునచింతా నాగ జ్యోతి ఎం ఎ ఎం ఫిల్ పి హెచ్డి (సంగీతం) కూచపూడి పాల్గొని ప్రసంగించారు.నాట్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు అవార్డ్స్ ప్రదానం చేశారు ఈ సంధర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేశారు పాల్గొన్న వక్తలు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. అవార్డు గ్రహీతలు డా.సులపని,రాజున లక్ష్మి ఇన్స్టిట్యూట్ కె కృతి ,సాత్విక, బీ అలిష, తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** గుజ్జ ప్రవీణ్ కుమార్ ప్రాపర్టీ కన్సల్టెంట్ ,మాట్లాడుతూ స్వామి వివేకానంద ,జయంతి సందర్భంగా వారికి పూలమాలలు సమర్పించి వివేకానంద గురించి వివరణ వ్యక్తపరిచాడు బలమే జీవనము బలహీనత యే మరణము, అని చాటి చెప్పిన గొప్ప మహనీయుడు చికాగో దేశంలో పర్యటించి నప్పుడు తూర్పు దేశాలు పశ్చిమ దేశాల కలయిక జరిగింది వివేకానంద స్వామి, వలన యువతకు,అనేక రకాల హిత బోధ చేసిన గొప్ప మహనీయుడు యువత ఏ పనినైనా సాధించడానికి మంచి సామర్థ్యాలు ఉంటాయని, తెలియజేసిన గొప్ప వ్యక్తి, రామకృష్ణ మఠాన్ని స్థాపించిన మహానుభావుడు. 39వ సంవత్సరంలోనే తుది శ్వాస విడిచిన తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ,శాంతి లేని చోట క్రాంతి లేదు సంక్రాంతితో వచ్చే క్రాంతి కాదు మనిషి మనసులో రావాలి క్రాంతి. అని గుజ్జ ప్రవీణ్ కుమార్ హితబోధ చేశాడు.

# ఐకమత్యంతో కాలనీని అభివృద్ధి చేసుకోవాలి

■ **కైలాష్ హిల్స్ పార్క్ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ కేఎం పాండు కృషివల్లే కైలాష్ హిల్స్ కాలనీఅన్యాక్రాంతంకాకుండాకాపాడుకోగలిగాం : కెఎం. పాండు ని స్మరించుకుంటూ కాలనీవాసులు 125 - గాజుల రామారం డివిజన్ కైలాష్ హిల్స్ కాలనీ నందు 30 లక్షల రూపాయల వ్యయంతో అతి సుందరంగా నిర్మించిన పార్కును ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. సంక్షేమ సంఘం సభ్యులకు కాలనీవాసులు పూర్తి సహాయ సహకారాలు అందించినప్పుడు కాలనీ వేగవంతంగా అభివృద్ధి చెందుతుందన్నారు. కాలనీ మౌలిక వసతుల కల్పనకు రానున్న రోజుల్లో మరిన్ని నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. ప్రారంభోత్సవ సందర్భంగా కైలాష్ హిల్స్ కాలనీ అన్యాక్రాంతం కాకుండా నాడు దివంగత నేత, మాజీ మున్సిపల్ చైర్మన్ కె.ఎం.పాండు చేసిన కృషి, నేడు కాలనీ పార్కు కబ్జాలకు కాకుండా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ చేపట్టిన చర్యలు వారిరువురితో కాలనీవాసులకు ఉన్న సాన్నిత్యాన్ని తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే ని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, సలహాదారులు మనోహర్ రావు, అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు సంపత్ కుమార్ రెడ్డి, సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి సురేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు











# కేటీఆర్‌ను అరెస్ట్ చేయాలి

**వరంగల్ మాజీ ఎంపీ రవీందర్ నాయక్**

**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి-** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పై అవినీతి నిరోధక శాఖ అధికారులు అవినీతిపై ఎంక్వయిరీ చేసి కేటీఆర్ ను అరెస్ట్ చేయాలని వరంగల్ మాజీ ఎంపీ రవీందర్ నాయక్ డిమాండ్ చేశారు ఆదివారంనాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టే అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక కేటీఆర్ , అల్లుడుహరీష్ రావు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని అలాంటి వారి పైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు నయీమ్ ఆస్తులు కబ్జా చేసి అతను ఎన్కౌంటర్ చేశారని అతని డబ్బులు ఎంత కాల్ చేసారో ఎంక్వైరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బంధు



పథకాన్ని అమలు చేస్తున్నారని, స్త్రీలకు ఉచిత బసౌకర్యం కల్పిస్తున్నారని, 500 కు ఉచిత గ్యాస్ ఇస్తున్నారని, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్న చూసి ఓర్వలేక పోతున్నారని ఆయన విమర్శించారు లక్షల కోట్లు కబ్జాలు చేసిన టిఆర్ఎస్ మంత్రులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లంబాడి హక్కుల పోరాట సమితి నేత రవీందర్ నాయక్ పాల్గొన్నారు

# ఎల్లగూడ సీసీ రోడ్డుకు నిధులు మంజూరుపై హర్షం

**శామీర్‌పేట, జనవరి 12 (నవభూమి ప్రతినిధి) :** అద్రాస్ పల్లి నుండి ఎల్లగూడ గ్రామం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ కు నాయకులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం వజ్రేష్ యాదవ్ నివాసంలో ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వంగా కలిశారు. గత ప్రభుత్వ హాయంలో ఐదు సంవత్సరాలు సీసీ రోడ్డు కోసం ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని కేశవరం మాజీ ఎంపీటీసీ గోనె హనుమంత రెడ్డి ఓ ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మేడ్చల్ నియోజవర్గం ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ ప్రభుత్వానికి నివేదిక పంపించి రోడ్డు మంజూరుకు కృషి చేయించినందుకు గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, గ్రామ శాఖ పార్టీ అధ్యక్షుడు నాగేష్, మాజీ సర్పంచులు పత్తి యాదగిరి, లలిత నరసింహా, మాజీ



వార్డ్ సభ్యులు శ్రీనివాస్, ఎల్లం ఆంజనేయులు, ఎల్లం రమేష్, ఎల్లం ప్రవీణ్, ఎల్లం శంకర్, పొన్నయ్య, మంద సంజీవ, శ్రీపతి నరసింహా, చిలుక మల్లేష, ఆది అజయ్, గ్రామస్తులు పాల్గొన్నారు

# వివేకానంద విద్యామందర్‌హైస్కూల్‌లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**కుత్బుల్లాపూర్ - జనవరి 12:( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హైస్కూల్లో స్వామి వివేకాన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ వివేకానందుని జన్మదినం ప్రతి సంవత్సరం జనవరి 12వ తేదీన జరుపుకోవడం జరుగుతుంది. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ నేటి యువత ఆయన అడుగుజాడలో నడవాలని కోరారు. ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానందుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా కరెస్పాండెంట్ సునీత, వైస్ ప్రిన్సిపాల్లతా,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డికి సంక్రాంతి శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** లో ప్రగతి నగర్ 4వ డివిజన్ వాసులు సంక్రాంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరియు వారి నూతన కంపెనీ డైరీ ఓపెనింగ్ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్ యాదవ్, శివకుమార్ యాదవ్, సుబ్బు, ఎం డి మహమూద్ తదితరులు పాల్గొనడం జరిగింది

## సాయిబాబా నగర్‌లో వేల్ఫేర్ అసోసియేషన్ భవనం పనులను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి

**కుత్బుల్లాపూర్-నవభూమి:** సాయిబాబా నగర్ కృషి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన బిల్డింగ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# మాజీ మంత్రి పీజేఆర్ 77 వ జయంతిని నిర్వహించిన పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్క నాగరాజు





**కాంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జనవరి 12:** పీజేఆర్ ఫౌండేషన్ కూకట్పల్లి నియోజకవర్గం అధ్యక్షులు కర్కనాగరాజ్ ఆధ్వర్యంలో దివంగత నేత మాజీ కార్మిక శాఖ మంత్రి పి.జనార్దనరెడ్డి గారి 77వ జన్మదినోత్సవాన్ని మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్క పెంటయ్య గారు విచ్చేసి పీజేఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు పీజేఆర్ చేసిన సేవలను నెమరేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల నేత గా కార్మికుల పక్షపాతి గా స్వపక్షామైన విపక్షామైన నిరంతరం ప్రభుత్వాలతో పోరాటం చేసిన గొప్ప నేతగా చరిత్ర లో నిలిచారని వారు పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికై తనవంతు కృషి చేసారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్క పెంటయ్య, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అమరజ్యోతి అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కర్క స్వామి,బీజేపీ సీనియర్ నాయకులు కర్క డాకయ్య, బి.ఆర్.యస్ పార్టీ సీనియర్ నాయకులు జెల్లా రాము,కర్క శివశంకర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు రాచమళ్ళశేఖర్ గౌడ్, పాతపల్లి సాయి,శ్రీకాంత్ యాదవ్,శ్రీనివాస్, పెరుమాండ్ల గోపాల్, శివ,పెరుమాండ్ల నర్సింగ్, బొమ్మర్ది దశరథ్,కర్కమహేష్,రమేష్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద 162వ జయంతి వేడుకలు

- యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలి: చైర్మన్ చంద్రారెడ్డి



**నాగారం,జనవరి12,(నవభూమి న్యూస్):** స్వామి వివేకానంద 162వ జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం నాగారం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ కొండ బోయిన నాగరాజ్ యాదవ్ అధ్యక్షతన 2 కే రన్ నిర్వహించారు. నాగారం మున్సిపాలిటీ శిల్పా లేఔట్లో, సెరినిటీ స్కూల్ వద్ద కరాటే విద్యార్థులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి మాట్లాడుతూ యువత ఎల్లప్పుడూ శ్రీ స్వామి వివేకానంద ని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఇనుప కండరాలు వజ్రకఠోరమైన మనసు గల యువత భారతదేశానికి ఎంతో అవసరమని ఆనాడు వివేకానంద తెలియజేశారని పేర్కొన్నారు. అలాగే జిల్లా కార్యదర్శి గణపురం శ్యాంసుందర్ శర్మ విద్యార్థులకు ట్రోఫీలు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో దూసుకెళ్లాలని నేటి యువతనే రేపటి అభినవ వివేకానందులని ఉద్ఘాటించారు. యువత స్వామి వివేకానంద స్ఫూర్తి ప్రధాతతో అద్భుతమైన విజయాలు సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమలరెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఏనుగు రాజిరెడ్డి,మాజీ ఎంపిటిసి తరిగొప్పుల బాలరాజు,స్థానిక కౌన్సిలర్లు బుద్ధవరం లక్ష్మి,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నాయకులు బొమ్మిడి బుచ్చిరెడ్డి, బుద్ధవరం వేణుగోపాల్, నక్క కిషోర్ గౌడ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శిలు మామిడి జంగారెడ్డి, రామక్కపేట రవీందర్ రెడ్డి, పోతంశెట్టి వెంకటేశ్వరరావు, కర్ర వెంకటేశ్వర్ రావ్, మంచాల మహేందర్, ఎలసాని నాగరాజు యాదవ్, ఏనుగు మహేందర్ రెడ్డి, కౌకుట్ల రాహుల్ రెడ్డి, వొళ్ళల శ్రీనివాస్, జూపల్లి నరేష్ ,గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# యువత క్రీడల్లో రాణించి క్రీడాకారులుగా ఎదగాలి

- బీఆర్ఎస్వై నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు
- క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు నగదు బహుమతి ఆందజేత






**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 (నవభూమి ప్రతినిధి):** యువత క్రీడల్లో రాణించి ఉత్తమ క్రీడాకారులుగా ఎదగాలని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జెర్కోని రాజు సూచించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జరుగుతున్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని 9, 11, 12, వార్డులలో ఇబ్రహీంపట్నం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -2 విజేతలకు తన సొంత ఖర్చులతో మొదటి బహుమతి రూ. 22,222 లను అందజేశారు. ఈ సందర్భంగా జెర్కోని రాజు మాట్లాడుతూ యువత చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. దేశభవిష్యత్ యువత చేతుల్లో ఉందని చెప్పారు. చెడు వ్యసనాలకు అలవాటుపడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని, స్నేహభావం పెంపొందించుకోవాలని సూచించారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించే క్రీడ పోటీల్లో యువత ఉత్సాహంగా పాల్గొనాలని అన్నారు. గ్రామీణ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఘనంగా గోదారంగనాథ స్వామి కల్యాణం









**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 26వ వార్డు మధురా నగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోధారంగనాథ స్వామి కల్యాణం ఘనంగా జరిగింది,మధురా నగర్ కాలనీ,శ్రీనివాస నగర్ కాలనీ,రెడ్డి అవెన్యూ కి చెందిన భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మారుతి స్వామి మాట్లాడుతూ అష్టలక్ష్మి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదారంగనాథ స్వామి వార్ల కల్యాణాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు తెలిపారు,కళ్యాణంలో పాల్గొన్న భక్తులకు స్వామి కృపాకటాక్షకాలు కలగాలని ఆకాంక్షించారు,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి విరాళం.మధురా నగర్ కాలనీ లో నూతనంగా నిర్మిస్తున్న అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు మధురా నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు చలసాని హేమంత రావు,పద్మజ దంపతులు ఆలయ నిర్మాణం కొరకు ఆదివారం 1,01,116 రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు,ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ధన రూపేణా,వాస్తు రూపేణా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు,ఆలయ నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మారుతి స్వామి,కమిటీ సభ్యులు విష్ణువర్ధన్ రావు,మద్దయ్య,నవీన్,రామ లక్ష్మారెడ్డి,రామ్ ప్రసాద్,కమల్ కుమార్,హన్మంత్ రావు, పాల్గొన్నారు.

# గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి బంగారు పతకం

**గార్ల, నవభూమి, జనవరి 12:** గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని వి. భావన ఓపెన్ తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ లో బంగారు పతకం సాధించింది. సూర్య పేట జిల్లా కోదాడ లో జరిగిన చాంపియన్ షిప్ పోటీల్లో 71 కెటగిరిలో సిల్వర్ మెడల్ తో పాటు జూనియర్ గోల్డ్ మెడల్ ను కైవసం చేసుకుంది. గోల్డ్ మెడల్ సాధించిన భావనకు కళాశాల ప్రిన్సిపాల్ పి. రాజు తో పాటు కళాశాల అధ్యాపక బృందం అభినందించారు.

# పేదల సంక్షేమం.. రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివి: ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి–** పేదల సంక్షేమం.. రాష్ట్ర అభివృద్ధి తమ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే నమ్మకం... విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్లే ప్రభుత్వానికి అసలైన ప్రతినిధులని.. ప్రభుత్వానికి మంచి పేరు రావాలన్నా.. గొప్ప పేరు రావాలన్నా కలెక్టర్లే నిర్ణయాత్మక పాత్రను పోషిస్తారని ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని జిల్లాల కలెక్టర్లను అభినందించారు. ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు, అమలు చేసే పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లేది కలెక్టర్లేనని.. వాని పనితీరే ప్రభుత్వ పని తీరుకు కొలమానమవుతుందని అన్నారు. కలెక్టర్లు ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. కొంతమంది కలెక్టర్లు ఇప్పటికీ ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారని, క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలని గతంలో చెప్పిన విషయాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాలని అప్రమత్తం చేశారు. జనవరి 26 తరువాత జిల్లాలో పర్యటించనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా అప్రమత్తం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మహిళా ఐఏఎస్ అధికారులతో పాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టల్స్ విజిట్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అక్కడే రాత్రి బస చేయాలని చెప్పారు. విద్యార్థుల అవసరాలను, ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సచివాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, ఆయా పథకాలకు అవసరమైన వివరాల సేకరణ, లబ్దిదారుల జాబితాల తయారీపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 సంవత్సరాలైనందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముందని, అదే రోజున అదే రోజున నాలుగు అత్యంత ప్రతిష్టాత్మకమైన పథకాల అమలుకు ప్రజా ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. ఏళ్లకేళ్లుగా రాష్ట్ర ప్రజలు ఎదురుచూస్తున్న కొత్త రేషన్ కార్డులతో పాటు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. చారిత్రాత్మకమైన ఈ పథకాలను సమర్థంగా అమలు చేయాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభల నిర్వహించాలని సూచించారు. ఈ పథకాల్లో లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామసభల్లోనే వెల్లడించాలని ఆదేశించారు. గతంలో రైతు బంధు పేరిట భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయిందని, గత ప్రభుత్వం వ్యవసాయ యోగ్యం కాని భూములకు పంట పెట్టుబడి సాయం అందించిందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా చెల్లించాలని, అదే సమయంలో అనర్హులు ఒక్కరు కూడా లబ్ధి పొందకుండా చూడాల్సిన బాధ్యత కలెక్టర్లపై ఉందని అన్నారు. ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికో నోడల్ ఆఫీసర్లను నియమించాలన్నారు. అధికారుల బృందాలు క్షేత్ర స్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని చెప్పారు. ఈ సందర్భంగా పలు జిల్లాల కలెక్టర్లు లేవనెత్తిన సందేహాలను ముఖ్యమంత్రి నివృత్తి చేశారు. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలన్నారు. రియల్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టుల కు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములు ఈ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే అవుట్ రికార్డులు, సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా ఈ జాబితాలను తయారు చేయాలన్నారు. విలేజ్ మ్యాప్ లతో పాటు అధికారులు ఫీల్డ్ కు వెళ్లి వీటిని ధ్రువీకరించుకొని వీటిని గ్రామ సభలో ప్రచురించాలని చెప్పారు. రైతులకు ఎలాంటి అనుమానాలు అపోహలకు తావు లేదని, పంట వేసినా.. వేయకున్నా.. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరం భూమికి రైతు భరోసా అందుతుందని సీఎం స్పష్టత ఇచ్చారు. భూమి లేని నిరుపేద ఉపాధి కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ప్రారంభించినట్లు సీఎం చెప్పారు. ఆ కుటుంబానికి ఏడాదికి రూ.12 వేల నగదు సాయం అందిస్తామన్నారు. ఏడాదిలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పనులు చేసిన భూమి లేని కుటుంబాలకు ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఒక వ్యక్తికి ఒకేచోట రేషన్ కార్డు ఉండాలని, ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు లబ్ధి దారుల జాబితాలను కూడా గ్రామ సభల్లో వెల్లడించాలన్నారు. గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడత నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు. ఈ నెల 11 నుంచి 15 లోగా ఈ పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని సీఎం సూచించారు. జిల్లా ఇన్ ఛార్జీ మంత్రుల సారధ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని ఆదేశించారు.



# పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

- ఐదు సంవత్సరాల్లో పాలమూరు సమగ్రాభివృద్ధికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేస్తాం
- ఐదు సంవత్సరాల్లో పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం
- 12 లక్షల ఎకరాలకు నీళ్లను పారించి రైతుల కాళ్లు కడుగుతాం
- పాలమూరును కోనసీమగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం
- రూ.4కోట్లు విడుదల చేసి మార్కండేయఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేశామని మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం
- బిజినేపల్లి మండలంలో మార్కండేయ ఎత్తిపోతల పథకం ప్రారంభించి, విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి–** ఈ కార్యక్రమాలకు హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రజా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ఈ ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం లక్ష కోట్లు ఖర్చు చేస్తుందని ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి, నరసాయిపల్లి పాలెం, ఇద్రకల్, సిరిపురం గ్రామాల్లో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు మంత్రి జూపల్లి కృష్ణారావు, పార్లమెంట్ సభ్యులు మల్లు రవిలతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శాయిన్ పల్లి గ్రామంలో 7500 ఎకరాలకు సాగు నీరు అందించే మార్కండేయ ఎత్తిపోతల పథకంను ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. వచ్చే ఐదు సంవత్సరాల్లో పాలమూరు జిల్లాను సమగ్ర అభివృద్ధి చేయడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నదన్నారు. రూ. 38 వేల కోట్లతో మొదలు పెట్టిన పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతల అందరు కూడా ప్రాజెక్టు నిర్మాణ పనులను గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఈ ప్రాజెక్టును ఈ ఐదు సంవత్సరాల్లో పూర్తి చేసి 12 లక్షల ఎకరాలకు నీళ్లు పారిస్తామన్నారు. పాలమూరు జిల్లాకు త్రాగు, సాగు నీరు అందించడానికి, కృష్ణా నదిలో ఉన్న ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవడానికి ఎంత ఖర్చు చేయడానికి అయినా ప్రజా ప్రభుత్వం వెనుకాడదని స్పష్టం చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకం, అసంపూర్తిగా మిగిలిపోయిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకమును పూర్తి చేసి పాలమూరును కోనసీమగా మార్చడమే ఏకైక లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తున్నదని వెల్లడించారు. నార్లపూర్ భూ నిర్వాసితులకు 2013 చట్టం ప్రకారం పరిహారం ఇవ్వకుండా 123 జీవో ద్వారా పరిహారం ఇచ్చి గత ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. 2013 సేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులను ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల్లో ముంపునకు గురవుతున్న గ్రామాలకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని సంపూర్ణంగా అమలు చేస్తామని, భూసేకరణ కు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను బట్టి నిధులను విడుదల చేస్తామన్నారు.

అచ్చంపేట నియోజకవర్గంలో ఉన్న ఉమామహేశ్వర, చిన్న కేశవ ఎత్తిపోతల ప్రాజెక్టులను ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. టిఆర్ఎస్ ప్రభుత్వం మార్కండేయ ఎత్తిపోతల పథకానికి తొలుత 76 కోట్ల కేటాయించిందని మళ్లీ రివైజ్ చేసి 86 కోట్లకు పెంచిందని అందులో కేవలం 6 కోట్లు సాంక్షన్ చేసి నాలుగు కోట్లు విడుదల చేసి ప్రాజెక్టు పనులు పూర్తి చేశామని ఈ ప్రాంత ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో ఈ ప్రాజెక్టు పూర్తి కోసం నిధులు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేశామన్నారు. పాలమూరు జిల్లాలో యువత ఉపాధికి కావలసిన అన్ని సహాయ సహకారాలను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని ప్రకటించారు. సీఎల్పీ నేతగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చేసిన సందర్భంగా ఈ గ్రామానికి వచ్చి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చానని,. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ప్రజా ప్రభుత్వానికి పాలమూరు జిల్లా ఎంతో ప్రీతి పాత్రమన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధి చెందితే యావత్తు తెలంగాణ రాష్ట్రం సంతోషపడుతుందన్నారు.

## బౌరంపేట్ బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు







**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** భారత దేశ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించినజిల్లా బీజేపీ నాయకులు పీసరి కృష్ణారెడ్డి, గోనె మల్లారెడ్డి,డి ప్రభాకర్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ,పి మాధవరెడ్డి, ఈ కార్యక్రమం లో ఆర్ఎస్ఎస్ ప్రముఖులు సందీప్ జీ,లక్ష్మారెడ్డి,జీవన్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి,నరేందర్ రెడ్డి, ప్రశాంత్,నవభారత్ యువజన సంగం నాయకులు సీతారాంరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కమ్మరి రమేష్ చారి,మండల పద్మశాలి సంగం అధ్యక్షులు అందె అశోక్,స్థానిక నాయకులు ధర్మారెడ్డి,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## యువత స్ఫూర్తి ప్రదాత, మహనీయులు స్వామీ వివేకానందకు ఘన నివాళులు



**కుత్బుల్లాపూర్ -జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్ లో స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి భౌరంపేట్ బిఆర్ఎస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువకులందరికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వివేకానంద తత్వాలు, బోధనలు, ఆలోచనలు భారతదేశానికి ఆయనిచ్చిన గొప్ప సాంస్కృతిక సంపద అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి .రవీందర్ రెడ్డి మన్నె శేఖర్ ముదిరాజ్ , ఫణి శర్మ %వా%.జివేందర్ రెడ్డి , కటకం విరేష్ .శ్రీనివాస్ రెడ్డి , నవీన్ రెడ్డి శ్రీకాంత్ , నాని రెడ్డి , దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ ట్యాంక్ బండ్ నెక్లెస్ రోడ్‌లో శాంతియుత ర్యాలీ



**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి–** అక్టోబర్ 2 తేదీన భారత రాజ్యాంగ పరిరక్షణ దళితులకు రక్షణ అనే నినాదంతో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ నెక్లెస్ రోడ్ లో శాంతియుత ర్యాలీ లక్ష మందితో కర్రలు నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నామని మాల సంఘాల జేఏసీ చైర్మన్ జి. చెన్నయ్య చెప్పారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశం మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపిలోనికి అధికారంలో వచ్చినప్పటి నుండి నేటి వరకు ఏదో ఒక దగ్గర దేశంలో ప్రతిరోజు అట్రాసిటీ రాజ్యాంగ సహనం జరుగుతుందని విమర్శించారు రాజ్యాంగాన్ని కాపాడవలసిన పాలకులు దాన్ని మారుస్తామని బిజెపి మంత్రులు నాయకులు మాట్లాడడం మనం చూస్తూనే ఉన్నాం రాజ్యాంగాన్ని కాపాడవలసిన రక్షించవలసిన పాలకులు దాన్ని అమలు చేయకుండా ఆయన విమర్శించారు నేడు రెండు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పార్లమెంట్ వేదిక చేయకుండా సుప్రీంకోర్టు ద్వారా తూర్పు నుంచి రెండు దళిత కులాల మధ్య చిచ్చు పెట్టిందని ఆయన విమర్శించారు పార్లమెంట్ వేదికగా చట్టం ద్వారా తీసుకువస్తే దళిత వర్గాలకు వర్గీకరణ అంశంపై ఎలాంటి అభ్యంతరం లేకుండా పోయేదని బిజెపి వైఖరి పట్ల దళితులు అప్రమత్తంగా ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు దేశంలో పార్లమెంటు వేదికగా జరగా జరిగాయని ఈడబ్ల్యూఎస్ పెద్ద నోట్ల రద్దు 370 యాక్ట్ ఇలాంటి అనేక చట్టాలు బిజెపి పార్లమెంట్ ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పార్లమెంటు ద్వారా ఎందుకు చేయడం లేదని చెన్నయ్య ప్రశ్నించారు ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నేత మందాల భాస్కర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పేరుతో మాల మాదిగ మధ్య విభేదాలు సృష్టించారని బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు భారత రాజ్యాంగాన్ని రక్షించాలని అంశంలో ఎజెండాలో 15 శాతను నుండి 20 శాతము పెరిగిన జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ పెంచాలని ఆయన డిమాండ్ చేశారు ప్రైవేటు రంగంలో కూడా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఆయన కోరారు ఈ సమావేశంలో రాష్ట్ర మాలమాడు జేఏసీ నేతలు మన్నే శ్రీధర్, బూర్గుల వెంకటేశ్వర్లు, చెరుకు రామ్ చందర్, ఏ వెంకటేశం, శ్రీనివాస్, బలరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు

# అల్వాల్‌లో ఘనంగా పీజేఆర్ జన్మదిన వేడుకలు



**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జనవరి 12 :** కార్మిక నాయకుడు పేదల పెన్నిధి తెలంగాణ కోసం పాటుపడిన నాయకుడు మాజీ మంత్రివర్యులు పి జనార్దన్ రెడ్డి జయంతి ని అల్వాల్ లో ఘనంగా నిర్వహించుకున్నారు. వెంకటాపురం కంటెస్టెంట్ కార్పొరేటర్ సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో జనార్దన్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, చంద్రశేఖర్ ,లక్ష్మి కాంత్ రెడ్డి, శివ కిట్టు సూర్య కిరణ్, శేఖర్ , సాయికుమార్ , శ్రీనివాస్ గౌడ్ , వీనస్ మేరీ ,పద్మ నిర్మల ,లక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు

# అల్వాల్‌లో ముగ్గుల పోటీలను పరిశీలించిన కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , జనవరి 12 :** అల్వాల్ డివిజన్ పరిధిలోని భీమ్రావు నగర్ కాలనీ ఓల్డ్ ఆల్వాల్ లోని లర్నర్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్థానికులు వేసిన ముగ్గులను పరిశీలించారు. చిన్నారులు పెద్దలు పాల్గొన్నారు నిర్వాహకులు తేజస్విని రఘు శ్రీదేవి స్థానికులు పాల్గొన్నారు పోటీలలో పాల్గొన్న వారికి అందరికీ బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ప్రేమ్ కుమార్ సాజిద్ శరణగిరి పాల్గొన్న వారిలో ఉన్నారు

# బిజెపి బూర్గంపాడు మండల అధ్యక్షుడుగా బీకరసాయి శీను

**బూర్గంపాడు జనవరి 12 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం బీరకసాయి శ్రీనును మరోసారి నియమించింది. ఈ సందర్భంగా బీరకసాయి శ్రీను మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయడం కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని, ప్రాణం ఉన్నంత వరకు బీజేపీ లో ఉంటానని, ఎన్నో ఇబ్బందులు, సమస్యలు వచ్చినప్పుడు పార్టీ నన్ను ఆదుకున్నది, నన్ను ధైర్య పరుస్తూ అన్నీ విధాలుగా నాకు ఉంటానని తెలియజేసారు

# ప్రతి ఒక్కరికి హక్కులు కల్పించిన సామాజికవేత్త భారతరత్న అంబేద్కర్

■ **దళిత సంఘాల సీనియర్ నాయకుడు సాయి చరణ్**

**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , జనవరి 12 :** ప్రతి ఒక్కరికి సమాన హక్కులు కల్పించిన సామాజికవేత్త విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సీనియర్ దళిత సంఘాల నాయకుడు సాయి చరణ్ తెలిపాడు. ఆదివారం లోతుకుంట లోని విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 97 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలు అన్నిటికన్నా భిన్నమైన దేశంగా భారతదేశం ఉందని అందులో కులాలు మతాల పేరిట రకరకాలుగా మానవ సమాజం మధ్యలో అంతరాలు ఉన్నాయని అంతరాలన్నిటిని తొలగించడానికి భారత రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి సమానమైన హక్కులను కల్పించిన ఘనత విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దక్కుతుందని ఆయన కొనియాడారు . ప్రతివారం జ్ఞానమాల ద్వారా హక్కులను బాధ్యతలను సమ సమాజ నిర్మాణంలో తీసుకోవలసిన సూచనలు సలహాల ద్వారా కార్యక్రమం నిర్వహించడం పట్ల అభినందించారు . కార్యక్రమంలో లోతుకుంట జ్ఞానమాల కమిటీ సభ్యులు పీఎం అనంతరాజ్, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు , పురం కన్నయ్య, ఆస శ్రవణ్ కుమార్ ను పాల్గొన్నారు .

**ఓల్డ్అ ల్వాల్ అంబేద్కర్ నగర్ లో 82 వ వారం జ్ఞానమాల**

అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఓల్డ్ అల్వాల్ అంబేద్కర్ నగర్ లో 82 వారాలుగా మహ నీయు లకు జ్ఞానమాలలు వేసి నివాళులు అర్పి చారు. అలాగే స్వామి వివేకానంద 162వ జయంతి, మాజ మంత్రివర్యులు పీ.జనార్ధన్ రెడ్డి గారి 77 వ జయంతి, లోకసభ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రే 53వ పుట్టిన రోజును ఘనం గా

, గద్ద ర్ అభిమానుల సంఘం, అణగారిన ప్రజల హక్కుల పోరాట కమిటి,జజ్జనక కళా మండలి. మరియు తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘాల నాయకులకు కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో సి.యల్. యాదగిరి, జి.రాజయ్య, సి.యల్.క్రిష్ణ, మూర్తి, దాసు,రవి,కే.శ్రీనివాస్, కే.పీ. చందర్, రమేశ్,ఎల్లమయ్య,నరసింహ, సందీప్, మొదలగు వారు పాల్గొన్నారు.

**యాప్రాల్ లో 55వ వారం జ్ఞానమాల**

ఆదివారం యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 55వ జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగ్ రావు ,ఆలూరు రామచందర్ ,అధ్యక్షులు చిర్ర మహేష్ కుమార్, కే బాలయ్య ,మాణిక్ రాజ్,ఆలూరి సూర్య కుమార్, మాల రాజు ,కమ్యూనిస్టు పార్టీ నాయకులు చంద్రయ్య కొండయ్య జి కృష్ణ కీసరి బాల నరసింహ శ్రీలత, హేమావతి మున్నగు మహిళా నాయకులు సంఘ సభ్యులు పాల్గొని జ్ఞానమాల కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

**కౌకూర్ లో 51 జ్ఞానమాల**

మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో ఆదివారం జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 51వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో రావుల నరసింహ. బి కే శర్మ .రవి మొదలగువారు. మహనీయులకు పూలమాలంకరణ చేయగా. మహిళా అంబేద్కర్ వాద నాయకురాలు శ్రీమతి జక్కుల భాగ్యవతి. హెచ్ మంగు జి నాగమణి. దళితురత్న పోతరాజు శ్రీనివాస్. జేబీఎస్ 1 కోశాధికారి మేకల రమేష్. బొగ్గుల దశరథ్. పి ఎస్ దత్త స్వరూప్.

మొదలగువారు పాల్గొ ని జై భీమ్ నినాదాలతో మహనీయులకు నివాళు లర్పించారు.

**తార్నాక చింతల్ బస్తీలో 185 వారం జ్ఞానమాల**

ఆదివారం తార్నాక చింతల్ బస్తీలో గల ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చింతల్ బస్తి స్థానికులు బస్తీ పెద్దలు కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారికి ప్రతి ఆదివారం విజ్ఞాన పూల మాల వేస్తూ నివాళులర్పించడం ఇది 185వ వారం జరిగింది

**కుల,మత విద్వేషాలను ప్రతిఘటించాలి.**

**డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన**

భారత రాజ్యాంగం స్వేచ్ఛ, సమానత్వం,సోదర బావం పెంపొందించాలని చెబుతుంటె దానికి విరుద్ధంగా మనుషుల మధ్య పెంచుతున్న కుల,మత విద్వేషాలను ప్రతిఘటించాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు.ఆది వారం నాడు దళిత బహుజన ఫ్రంట్ డిబిఎఫ్ ఆధ్వర్యంలో సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహనికి 8 వ వారం జ్ఞాన మాల వేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన మాట్లాడుతూ ప్రతి మనిషి ని మనిషిగా చూడాలని భారత రాజ్యాంగం పెర్కోంటున్నదన్నారు.రోజు రోజు కు పెరుగుతున్న కుల,మత విద్వేషాల వల్ల సమాజంలో రాజ్యాంగానికి విరుద్ధంగా అసమానతలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ నాయకులు కవిత,పరమేశ్వరి, అనిత,స్వాతి,రమ తదితరులు పాల్గొన్నారు.సికింద్రాబాద్ తుకారాం గేట్ లో 5 వ వారం జ్ఞానమాల దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో ఆదివారంనాడు తుకారాం గెట్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహనికి అయిదవ వారం జ్ఞానమాల వేశారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన ,నాయకులు ఉమ,మణికంఠ,ఆదిత్య, సృజన్ లు పాల్గొన్నారు మల్కాజ్గిరి ఆనంద్ బాగ్ చౌరస్తాలో 175 వ వారం జ్ఞానమాల ప్రభుద్ద భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి సర్కిల్ ఆన్లైన్ బాగ్ చౌరస్తాలో 175 వ వారి జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో దుర్గాప్రసాద్ తో పాటు నర్సింహా రావు , అడ్వకేట్ వెంకట్ రావు ప్రసాద్ రావు కొలిపాక రాం మోహన్రా,జయ్య , ,జై రాం నాయక్ , బాను ప్రకాష్




















## స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహణ

### యువత మేలుకో దేశాన్ని ఏలుకో అని పిలుపునిచ్చిన సూధం కేశవులు






**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** ఈరోజు స్వామి వివేకానంద జన్మదినం సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం యావత్ భారతదేశం జరుపుకుంటున్నటువంటి సందర్భంలో స్వామి వివేకానంద అమెరికాలోని చికాగో మహానగరంలో ఆయన యొక్క సందేశాన్ని అక్కడి పుర ప్రముఖులు యువకులు ఎంతో ప్రశంసించబడ్డారు ఎందుకంటే యువజనులకు ఆయన సందేశం ఎంతో ఆకట్టుకుంది. అదేవిధంగా హైదరాబాదులోని సికింద్రాబాద్ మహబూబ్ కళాశాలలో ఆయన ఆ రోజులలో, ఎంతో గొప్పగా యువజనుల గురించి ఆయన సందేశం గొప్పగా చెప్పినారు ఈరోజు 12 1 2025 జనవరి రోజున ఆయన యొక్క పేరుపైన జాతీయ యువజన దినోత్సవము జరుపుకుంటున్నాము. వివేకానంద యువజన అవార్డు గ్రహీత తెలుగు భాషా ప్రచారకర్త కేశవులు వివేకానంద గురించి యువత రాజకీయాలలో ఉన్నతమైన పదవులలో రాణించినచో అభివృద్ధి తొందరగా జరుగుతుంది. వయస్సు పైబడిన వారిలో ఓర్పు సహనముతో అభివృద్ధి పనులకు ఆటంకాలు ఎదురవుతాయి విజయానికి దిక్సూచి స్వామి వివేకానంద అని కొనియాడినారు

## ఎంపి ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి పార్టీలోకి భారీ చేరికలు



**జవహర్‌నగర్, జనవరి12,(నవభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహార్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ కార్పొరేటర్ (టి.ఆర్.ఎస్) పానుగంటి బాబు ను కాషాయ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా బిజెపి పార్టీ లోకి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆహ్వానించినారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులు పానుగంటి బాబుతో పాటు పలువురు సీనియర్ నాయకులు, మహిళా అధ్యక్షురాలు దనిశెట్టి మాధవి, బీసీ మహిళా అధ్యక్షురాలు అనెమ్మ, బీసీ సంఘం అధ్యక్షుడు సంగెపు శ్రీనివాస్, గనిశెట్టి విశ్వనాథ్, మంచికంటి శేఖర్, సురేష్ ముదిరాజ్, బబ్లు ముదిరాజ్ తో పాటు పలువురు బీజేపీలో చేరారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి, బీజేపీ నాయకులు ఏనుగు సురేందర్ రెడ్డి, కమల్, మహేందర్ యాదవ్, రాము నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రావుల శేషగిరి జన్మదినోత్సవం సందర్భంగా అల్పాహారం

**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** హెచ్ ఏ ఎల్ కాలనీ పరిధిలో వంగవీటి రంగ గారి సెంటర్లో బిజెపి నాయకులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ గాజులరామారం ఆధ్వర్యంలో టిఫిన్స్ పెట్టడం జరిగింది.

## డివైఎఫ్- సిఐటియు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

■ విజేతలకు బహుమతులు అందజేత





**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలను షాపూర్ నగర్ సిఐటియు ఆఫీసు దగ్గర నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లో ఎన్ వి భాస్కరరావు కార్మిక కేంద్రం సిఐటియు కార్యాలయం దగ్గర ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ఐద్వా డివైఎఫ్ఐ, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళల మానసిక ఉల్లాసానికి వాళ్లలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం ఒక ప్రయత్నం జరుగుతుందని అన్నారు మహిళలపై జరుగుతున్న హింస హత్యలు హత్యాచారాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో



సమానంగా అన్ని హక్కులు కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు ఈ ముగ్గుల పోటీలలో సంజయ్ గాంధీ నగర్ షాపూర్ నగర్ న్యూ షాపూర్ నగర్ కళావతి నగర్ లకు సంబంధించిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయడం జరిగింది అనంతరం గెలుపొందిన వాళ్లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు ఇత్బుల్లాపూర్ మండల నాయకులు పసుల అంజయ్య మండల కోశాధికారి కుమ్మరి శీను, కరుణాకర్, మహిళా సంఘం మండలం నాయకులు జమున సిస్రానీ, డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు నాయకులు బి శ్రీనివాస్, కే సైదులు మైసయ్య, మందాటి నవీన్, సిపిఎం పార్టీ మండల నాయకులు బి సత్యం, జి వెంకన్న పి శంకర్, డి కరుణాకర్, ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా కే లక్ష్మి సింధు, ఉమా పాల్గొనడం జరిగింది

## 9వ నిజాం రౌనక్ యార్ ఖాన్‌తో కలిసి డి.లిట్ డే జ్ఞాపకార్థం వారసత్వం ప్రగతి

■ రౌనక్ యార్ ఖాన్ గాలి వినోద్ నిజాంల సమగ్ర వారసత్వానికి నివాళులు

**హైదరాబాద్, జనవరి12,, నవభూమి ప్రతినిధి-** దళిత, ముస్లిం, మరియు క్రైస్తవ సంస్థలు, దక్షిణాది జాయింట్ యాక్షన్ కమిటీ ఆదివాసీల సహకారంతో, అసఫ్ జాహీ రాజవంశం యొక్క 9వ నిజాం మరియు 1వ ప్రజాస్వామ్య నిజాం హైనెస్ రౌనక్ యార్ ఖాన్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఒక ముహూర్తానికి ముఖ్య అతిథిగాడి.లిట్ డే మరియు నేషనల్ స్కాలర్స్ డే ఈవెంట్.ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ వారసత్వాన్ని గౌరవించడమే కాదు. అంబేద్కర్ జనవరి 12, 1953న డి.లిట్‌ను పొందారు, అయితే అసఫ్ జాహీ రాజవంశం 300వ వార్షికోత్సవాన్ని కూడా గుర్తుచేసుకున్నారు, దాని చారిత్రక ప్రాముఖ్యతను (1724-2024) జరుపుకున్నారు.ఈ కార్యక్రమం నిజాంల విశేషమైన సహకారాన్ని, ప్రత్యేకించి డా. బి.ఆర్‌కి వారి మద్దతును హైలైట్ చేసింది. అంబేద్కర్ యొక్క విద్యాపరమైన ప్రయత్నాలు-ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఇతరులు సంకోచించినప్పుడు స్కాలర్‌షిప్‌లు అందించడం పిహెచ్డి ప్రదానం చేయడం. ఈ ధృవీకరణ నిజాంలు మెరిటోక్రసీ, లౌకికవాదం లింగ తటస్థత పట్ల





అంకితభావానికి నిదర్శనంగా నిలుస్తుంది, వారి పాలనకు సంబంధించిన అపోహలను తొలగిస్తుంది.
డాఉస్మానియా తెలంగాణ విశ్వవిద్యాలయం మాజీ డీన్ గాలి వినోద్ ఈ కార్యక్రమానికి మోడరేట్ చేసి, నిజాంల పాలనలో వర్ధిల్లిన ప్రజాస్వామిక సూత్రాలు సమగ్రతకు నిబద్ధతను నొక్కిచెప్పారు.డాగాలి వినోద్, "ఈరోజు హైనెస్ రౌనఖ్ యార్ ఖాన్‌ను స్వాగతించడానికి కలిసి మా సంఘాల భవిష్యత్తును మెరుగుపరచడానికి పని చేయడానికి మాతో ఉన్న ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడంలో మేము గర్విస్తున్నాము. ఈ సమావేశం ఐక్యత ఉద్ధరణ కోసం మా భాగస్వామ్య దృష్టిని పున?

## స్వామి వివేకానంద ఆశయ సాధనకై యువత ఉద్యమించాలి



**కుత్బుల్లాపూర్- జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరధిలోని 127డివిజన్ రంగారెడ్డి నగర్ లో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కెకేఎం ట్రస్ట్ చైర్మన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. స్వామి వివేకానంద జీవితం ఈనాటి యువతరానికి మార్గదర్శకం అన్నారు. జయంతిని నేషనల్ యూత్ డే గా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.అనంతరం స్వామి వివేకానంద జయంతిని



పునస్కరించుకొని గృహ నివాసం లేని పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు వల్లెపు వేణు, మోతే శ్రీనివాస్ యాదవ్, బాలరాజ్, రమేష్ ముదిరాజ్, వేణు, రాకేష్, తోకల శ్రీను, జ్ఞానేశ్వర్ రెడ్డి, సుధాకర్, యాదిరెడ్డి, మల్లేష్, ప్రవీణ్, రఘు, నర్సింహా, పృథ్విరాజ్ తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం ప్రజలకు అందుబాటలో ఉంటాం: ఎమెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజలు శంభీపూర్ కార్యాలయంలో ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు మరియు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. వారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించాలన సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా పలువురు సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు

## స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు



**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి , జనవరి 12 :** బీజేపీ అల్వాల్ డివిజన్ అధ్యక్షుడు కార్తీక్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం భారతీయ సనాతన సాంస్కృతిక వారధి, హిందూ ధర్మసారథి, అణువణున దేశభక్తి, కణకణమున ధర్మానురక్తి, భారతదేశాన్ని జాగృతపరిచిన మహర్షి స్వామి వివేకానంద . అనునిత్యం దేశం కోసమే తపించిన తాపసి, శ్రేష్ఠ సన్యాసి,స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు మరియు జాతీయ యువజన దినత్సవం సందర్భంగా ఓల్డ్ అల్వాల్ ఇందిరా గాంధీ చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాట్లాడుతూ మన భరతమాత దాస్య శృ%శీ%ఖలాలను చేధించడానికి ఎందరో మహానుభావులు ధన, ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు. వారిలో ప్రముఖులలో నేతాజీ సుభాష్ చంద్రబోస్. వీరిద్దరూ తరతరాలకు ఆదర్శం. అటువంటి ఆదర్శమూర్తులకే ఆదర్శం శ్రీ స్వామి వివేకానంద భారత దేశంలోని యువతను దేశ భక్తి పెంపొందించేలా ఇనుప ఖండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం మనసున్న యువత ఈ దేశానికి అవసరం ఉంది అంటూ యువతకు స్ఫూర్తినింపే సందేశాలతో యువతను దిశ నిర్దేశం చేసిన మహా దిక్సూచి. స్వామి వివేకనందుడి జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ మల్లికార్జున్ గౌడ్ గారు,జిల్లా నాయకులు బాబి అధికారి గారు, తూప్రాన్ లక్ష్మణ్, ప్రశాంత్ రెడ్డి, సర్వేశ్వర్ రావు, కార్తీక్,రామ్ సింగ్, నాగి, రవి, అనిల్,రాకేష్, చంద్ర కాంత్,రాజు,పాటు తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద్ మాటలు ఎంతో స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్







**కుత్బుల్లాపూర్- జనవరి12:(నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీనగర్ నందు స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన మరియు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , కార్పొరేటర్ బి. విజయ శేఖర్ గౌడ్ గారితో కలిసి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... దేశ యువతకు స్వామి వివేకానంద స్ఫూర్తి అని, వారి సూచించిన మార్గంలో పయనిస్తూ యువత బంగారు భవిష్యత్తును రూపొందించుకోవాలన్నారు. అనంతరం గాంధీనగర్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు జల్దా రాఘవులుని వారి నివాసంలో కలిసిన ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య, నాయకులు బాలు నేత, మాధవ రెడ్డి, ఆనంద్, సందీప్, సాయి, శ్రీకాంత్, రామచందర్, సతీష్ గట్టోజి, ఎర్వ సాయి కిరణ్ (బంటి), యాదవ రెడ్డి, గౌసుద్దిన్, స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాథ్, సెక్రటరీ ఎల్లయ్య, అసోసియేషన్ సభ్యులు సత్యనారాయణ, శ్రీనివాస్, తిమ్మయ్య, నవీన్, వెంకట సాయి, వెంకటరమణ, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## పోతిరెడ్డిపల్లిలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన



**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి-** నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో 33/11 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. బిజినపల్లి మండలం పాలెం గ్రామ శివారులో మార్కండేయ పంప్ హౌజ్ ఎత్తిపోతల పథకాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభిస్తారు. బిజినపల్లి మండలం పాలెం గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు నాగర్ కర్నూలు జిల్లా సిరిపురం గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క శంకుస్థాపన చేస్తారు. నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధ్యాహ్నం మూడు గంటలకు పాల్గొంటారు.

## నిరుపేదల సొంతింటి కలను తీర్చిన మహానుభావుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుందిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం నందు జరిగిన డబల్ బెడ్ రూమ్ గృహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వారు మాట్లాడుతూ... ఇరుకిరుకు గదులు కాకుండా విశాలవంతమైన రెండు పడక గదులతో ఇళ్లను నిర్మించి నిరుపేదల ఆత్మగౌరవాన్ని పెంచే విధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ దన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో మౌలిక వసతుల కల్పనతో పాటు బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శంబిపూర్ కృష్ణవేణి కృష్ణ, కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, గోపాల్ రెడ్డి, శంభీపూర్ కృష్ణ, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, ఆనంద్, శంకర్ నాయక్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## కొమరం భీం వర్ధంతిని అధికారికంగా ప్రకటించిన ప్రభుత్వం

### ధన్యవాదాలు తెలిపిన ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండ్రు ప్రసాద్

**ములకలపల్లి జనవరి 12 నవభూమి:** ఆదివాసీ ఉద్యమ వీరుడు గోండు బొబ్బిలి అమరజీవి పోరాట యోధుడు మహనీయుడు కొమరం భీం జయంతి, వర్ధంతి ని అధికారికంగా నిర్వహిస్తాం అని ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి ఆదివాసీల తరుపున ధన్యవాదాలు తెలియజేసిన ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండ్రు ప్రసాద్. ఈ సందర్భంగా ఆదివాసీల ఏళ్ల నాటి కల నెరవేరిందని, ఎన్నో ఏళ్ల నుండి ఆదివాసీ సంఘాలు భీం వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని

# ప్రతి కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

### : దుండిగల్ మున్సిపల్ చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ







**కుత్బుల్లాపూర్- జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మునిసిపాలిటీ మల్లంపెట్ 26వ వార్డు కేవిఆర్ వ్యాలీలో ఈరోజు రూ.70 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సి.సి.రోడ్డు నిర్మాణ పనులు, రూ.35 లక్షల వ్యయంతో నూతన సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థపన చేసిన పురపాలక సంఘం చైర్ పర్సన్ శంభీపూర్ క్రిష్ణవేణి క్రిష్ణ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. మంజూరైన అభివృధి పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తానని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులో పర్యటించి ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, దూలపల్లి కౌన్సిలర్ కిరణ్, నాయకులు సంగొల్ల తిరుమలేష్, అక్కమొల్ల భిక్షపతి, శ్రీశైలం, మల్లేష్, వివిధ కాలనీ ప్రెసిడెంట్లు, కాలనీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మకర జ్యోతి దర్శనానికి బయకుదేరిన అయ్యప్ప స్వాములు

**కీసర,జనవరి 12,(నవభూమి న్యూస్):** కీసర మండలం పరిధి దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని బండ్లగూడ గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు శనివారం శబరిగిరి వాసా శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దర్శనార్థం కఠిన దీక్ష చేసి ఇరుముడి కట్టుకొని శబరి యాత్రకు భక్తి శ్రద్ధలతో బయలుదేరినారు. ఇ సి ఐ ఎల్ కమలానగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ సన్నిధానంలో వట్టిపల్లి హరికృష్ణ యాదవ్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ఇరుముడితో అయ్యప్ప దర్శనానికి శబరిమలై యాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ శబరిమలై యాత్రకు బయలుదేరిన అయ్యప్ప స్వాములు నరేష్ రెడ్డి గురు స్వామి, విజయ్ కుమార్( నాని)గురుస్వామి, సాయి లికిత్ గురుస్వామి, కన్నయ్య గురు స్వామి, విజయ్ కుమార్ స్వామి, భాను స్వామి, రాకేష్ స్వామి, నిఖిల్ స్వామి, సాయి స్వామి, రాహుల్ స్వామి, ఆకాష్ తదితరులు శబరిమలై కు బయలుదేరినారు.



# కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్- జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** హెచ్ ఏ ఎల్ కాలనీ పరిధిలో వంగవీటి రంగ గారి సెంటర్లో లిబిజెపి నాయకులు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి గారిలి జన్మదిన సందర్భంగా లైన్స్ క్లబ్ గాజులరామారం ఆధ్వర్యంలో టిఫిన్స్ పెట్టడం జరిగింది

# ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 12, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ మరియు డైరీని ఆదివారం ప్రజాభవన్లో గౌరవ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగులకు, సిబ్బందికి అధికారులకు సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ శివాజీ, ప్రధాన కార్యదర్శి ఏ ఆర్ శెట్టి, అడ్మినిస్ట్రేషన్ సెక్రటరీ పున్న నాయక్, ట్రాన్స్కో సెక్రెటరీ బి.రవి, అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బి తిరుపతి, సంపత్, మధు, ప్రవీణ్, లక్ష్మయ్య, కె.వి.ఎన్. రెడ్డి, కురుమయ్య, గోపి, చరణ్ సింగ్, జట్టి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంబాల వృత్తి కళాకారుల సంఘం పాటల సిడి ఆవిష్కరించిన ఎస్సీ 57 ఎంబిఎస్సీ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి వెంకటేశం

**హైదరాబాద్ , జనవరి 12, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ సంస్కృతిని ప్రతిబింభించే కళా వృత్తి పంబాల కులావృత్తి అని బైరి వెంకటేశం అన్నారు. గ్రామదేవతల పూజారులు, బోనాల ఉత్సవాలు, పోతారాజులతో ఈ దేశ సంస్కృతి ని దళితుల్లోని 57 కులాలు పరిరక్షిస్తున్నాయన్నారు. నేడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో పంబాల కుల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుద్దాల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బత్తుల పాండు తో కలిసి పాటల సి డి ని ఆవిష్కరించారు. దళితుల్లో కుల వృత్తులపై ఆధారపడిన అత్యంత వెనుకబడిన కులాలు దళితులకు అందే ఫలాలు పొందడంలో తీవ్ర అన్యాయానికి గురైనాయని ఎస్సీ వర్గీకరణ లో 57 ఎంబి ఎస్సీ కులాలకు 7 శాతం రిజర్వేషన్ లు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో పంబాల వృత్తి కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల భూపాల్ రాజు, కోశాధికారి బత్తుల శ్రీనివాస్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం భార్గవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి ఎల్లేష్



# డి పోచంపల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

### విజేతలకు బహుమతుల ప్రధానం

**కుత్బుల్లాపూర్ - జనవరి 12:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపాలిటీలోని దొమ్మర పోచంపల్లి గ్రామంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు దుండిగల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు అనబోయిన మల్లేష్ యాదవ్ జిల్లా ఓబీసీ మోక్ష ఉపాధ్యక్షులు ఏ శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే ముగ్గుల పోటీల సందర్భంగా ముగ్గులు వేసిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది సంక్రాంతి పండుగలో భాగమైన ముగ్గులు వేయడం అంటే చిన్నపిల్లల నుంచి పెద్ద వాళ్ళ వరకు అందరికీ ఎంతో సంతోషంగా ఉంటుంది ఈ కార్యక్రమంలో అందరూ ఎంతో ఉల్లాసంగా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు హైమ రెడ్డి హంస రాణి రోజా లత గోనె మల్లారెడ్డి కృష్ణారెడ్డి ప్రభాకర్ రెడ్డి వెంకటేష్ నాయక్ మధుమోహన్ శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొనడం పాల్గొన్నారు









# కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారం: ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్-జనవరి 12బీ(నవభూమి-ప్రతినిధి)** సూరారం డివిజన్ సంజయ్ గాంధీనగర్ కు చెందిన శ్రీ వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ముందుగా శ్రీ వివేకానంద వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులకు నా శు భాకాంక్షలు. గత పదేళ్ల కాలంలో సూరారం డివిజన్ ను కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని రానున్న రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ బి.లక్ష్మీనారాయణ, జి.భద్రప్ప, కే.శ్రీనివాస్, ఎస్.వెంకటేష్ ప్రసాద్, నరసింహ చారి, నాగరాజు, అంజయ్య చారి, బక్కప్ప, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

